క్లుప్తంగా

'ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ'

సిరిసిల్లటౌన్: దేశంలో బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం, యూజీసీ ప్రతిపాదనలతో విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. బుధవారం సిరిసిల్ల కార్మిక భవనంలో జరిగిన జిల్లాస్థాయి మహాసభల్లో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇవ్వని బీజేపీని పట్టభద్రుల ఎన్నికల్లో విద్యార్థులు ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా కుర్ర రాకేశ్, జిల్లా కార్యదర్శిగా మంద అనిల్ కుమార్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పెండెల ఆదిత్య, మల్యాల శ్రీజా, పుట్టి సాత్విక్ సహాయ కార్యదర్శులుగా మల్లమరి జాషువా, పెంట భరత్, కుక్కల నివాస్ కమిటీ సభ్యులుగా మేఘన, మమత, అఖిల,రేవతి, అరుణ్, పల్లి శ్రీకాంత్, రామ్, నవదీప్, సన్నీ తదితరులును ఎన్నుకున్నారు.

రూ. లక్ష విరాళం అందజేత

రుద్రంగి : మహా శివరాత్రి సందర్భంగా మానాల శ్రీ భవాని శంభు లింగేశ్వరస్వామి జాతర మహోత్సవానికి గ్రామానికి చెందిన యాసోజి రాజేశ్వర్, స్రవంతి దంపతులు, వారి కుమారుడు శ్రీశరన్, కూతురు వేధాన్షిక స్వామివారికి రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన యాసోజి రాజేశ్వర్, స్రవంతి కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.

శివాజీ విగ్రహావిష్కరణ



అల్మాస్‌పూర్‌లో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలంలో ఛత్రపతి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని అల్మాస్‌పూర్‌లో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ స్థలాలను కాపాడాలి

కోనరావుపేట: కోనరావుపేట మార్కెట్ కమిటీకి సంబంధించిన స్థలాలను కాపాడుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. మండలంలోని నాగారం, వెంకట్రావుపేట, వట్టిమల్ల, మామిడిపల్లి గ్రామాల్లో మార్కెట్ కమిటీకి సంబంధించిన భూములను బుధవారం పరిశీలించారు. మార్కెట్ కమిటీకి చెందిన భూములు ఆయా గ్రామాల్లో ఉన్నాయని, ఈ భూములను గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో భూములను పరిశీలించామన్నారు. వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు అప్పాల భూషణం, సాసాల మల్లారెడ్డి, మాందాల లింభయ్య, తదితరులున్నారు.

మార్కెట్‌యార్డుకు స్థల పరిశీలన

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో డెయిలీ మార్కెట్‌యార్డు నిర్మించేందుకు కాంగ్రెస్ నాయకులు బుధవారం స్థలాన్ని పరిశీలించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేరా బేగం ఇటీవల మార్కెట్‌యార్డు నిర్మించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం స్థలాన్ని ఎంపీవో రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి హరీశ్, ఎల్లారెడ్డిపేట జీపీ కార్యదర్శి ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాబుతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. త్వరలో పనులు మొదలవుతాయని అధికారులు తెలిపారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

బోయినపల్లి: బోయినపల్లి మోడల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న హాసిని, మేఘన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ బుధవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ రఘునాథ్‌తో పాటు, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ తదితరులు అభినందించారు.


రేషన్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్: మండలంలోని మొర్రాయిపల్లిలో రేషన్ బియ్యం తరలిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. అనరాశి శేఖర్, గంద సత్యనారాయణ గ్రామాల్లో తిరుగుతూ రేషన్ బియ్యం సేకరిస్తున్నారన్నారు. అధిక ధరలకు డొక్క ప్రవీణ్‌కు విక్రయిస్తుండగా, 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తిపై కేసు

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శశిధర్ గౌడ్ గ్రామ వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినందుకు అరెస్టు చేసి కేసునమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఎవరైనా వాట్సాప్ గ్రూపుల్లో అసత్య ప్రచారాలు పోస్టు చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

అసంపూర్తిగా కాలువ పనులు





రంగనాయకసాగర్ ప్రాజెక్టు ద్వారా ఇల్లంతకుంట మండలంలోని దాచారం, బోటిమీదిపల్లి, రామాజీపేట, బాలుమానిపల్లె, లక్ష్మీపూర్ గ్రామాల రైతుల పంటలకు సాగు నీరందించేందుకు 18 కిలోమీటర్ల మేర నిర్మించతలపెట్టిన ఎల్ఎం–6 కాలువ అసంపూర్తిగానే మిగిలిపోయింది. దీంతో సాగునీరందక ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. భూసేకరణలో జాప్యం వల్ల పనులు నిలిచిపోయాయి. కాలువ పరిధిలోని తమ పొలాలు ఎండిపోతున్నాయని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బోరుబావులు వట్టిపోతున్నాయని, వరిపంట పశువులకు మేతగా మారుతున్నాయని, ఎంఎల్–6 కాలువ నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించాలని కోరుతున్నారు.

– ఇల్లంతకుంట





ముస్తాబాద్: మండలంలోని గూడెం గ్రామంలో నిర్మించిన మురుగు కాలువను అసంపూర్తిగా నిర్మించారు. కాలువను పూర్తిగా నిర్మించకుండా వదిలేయడంతో నీరు నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. దోమలు వృద్ధి చెంది రోగాలబారిన పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న మురుగుకాలువను పూర్తిగా నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
బీరయ్య, ఎంపీడీవో, ముస్తాబాద్, సెల్‌నెంబర్: 9676973358

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

పట్టణాన్ని స్వచ్ఛ, పచ్చదనంగా మార్చాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల: పట్టణాన్ని నిత్యం స్వచ్ఛతగా... పచ్చదనంగా మార్చాలని ఉంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల కొత్త చెరువు, పాత బస్టాండ్, సంజీవయ్య నగర్, పద్మనగర్, వెంకంపేట, కార్గిల్ లేక్, కొత్త బస్టాండ్, రైతు బజార్, బైపాస్ రోడ్లు, బతుకమ్మ ఘాట్‌లను ఆయన బుధవారం క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ చేస్తూ పరిశీలించారు. ప్రధాన రహదారి మధ్య డివైడర్లకు మరమ్మతులు చేసి మొక్కలు పెంచాలన్నారు. కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్, నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. కొత్త చెరువులోకి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సంజీవయ్య విగ్రహం వద్ద మురుగు నీరు వెళ్లేందుకు డీపీఆర్ తయారు చేయాలన్నారు.

పన్నులు వసూలు చేయాలి

పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్, అడ్వర్టైజ్‌మెంట్ పన్ను చెల్లించారా లేదా అని ఆరాతీశారు.



సిబ్బందికి సూచిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

పన్ను చెల్లించకుంటే వాటిని తొలగించాలని ఆదేశించారు. కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలన్నారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షట్టర్లు అద్దెకిచ్చేందుకు వేలం వేయాలని, రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి, లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు. అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్‌లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, పర్యావరణ ఇంజినీర్ రఘు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి రాజన్న ఆలయం వరకు బుధవారం పోలీసు కవాతు నిర్వహించారు. వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలుతోపాటు, రాజన్న ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ కవాతు నిర్వహించామన్నారు. ఎస్సైలు వెంకట్రాజం, ప్రేమానందం, రమేశ్, రాజు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే ఆరోపణలు



మాట్లాడుతున్న ప్రవీణ్ జే టోని

తంగళ్లపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆరోపించారు. తమ స్వలాభంకోసం మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, 9వ ప్యాకేజీ పేరుతో సిద్దిపేటకు నీరును తరలించుకెళ్లారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, రాజు, గుగ్గిళ్ల భరత్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, కొత్త ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు పూర్మాని రాంలింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యారన్ సబ్సిడీ అందించాలి

సిరిసిల్లటౌన్: నేత కార్మికులకు బకాయిపడిన యారన్ సబ్సిడీ నిధులను వెంటనే చెల్లించాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేశ్ అన్నారు. బుధవారం పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్ భవాని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పవర్లూమ్ కార్మికులకు సంబంధించిన పాలిస్టర్, ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాల కూలిపెంపు, 2023 బతుకమ్మ చీరల యారన్ సబ్సిడీ, వర్కర్ టు ఓనర్ తదితర సమస్యలపె చర్చించారు. అధికారులు చర్చలు జరిపి పవర్లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. లేకపోతే ఈనెల 24న పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు కార్మికులతో ధర్నా చేపడతామన్నారు. సీఐటీయూ జి ల్లా అధ్యక్షుడు కోడం రమణ, జిల్లా నాయకులు, పవర్లూమ్ కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్

నూతన కమిటీ

పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నెహ్రూనగర్ ఏరియా కమిటీ గౌరవాధ్యక్షుడిగా సందుపట్ల రామచంద్రం, అధ్యక్షుడిగా బెజుగం సురేశ్, కార్యదర్శిగా స్వర్గం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా అన్నల్దాస్ రాములు, మేర్గు నరేశ్, సహాయ కార్యదర్శులుగా సబ్బని కృష్ణ, కల్యాణపు మహేందర్, కమిటీ సభ్యులుగా మ్యాన శ్రీనివాస్, కూరపాటి రాజు, కోమాకుల సురేశ్, ఎండీ అంకుస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి

ఎల్లారెడ్డిపేట/రుద్రంగి: బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు నాణ్యమైన ఆహారపదార్థాలు అందించాలని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్, రాగట్లపల్లి, దుమాల, అల్మాస్‌పూర్, రుద్రంగి మండలం వీరునితండా, దెగావత్‌తండా, అడ్డబోర్‌తండా, మానాల, బడితండాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పథకాలను వివరించాలి

వీర్నపల్లి: మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమేవేశంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొని మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటువేసేలా ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● పోడు భూముల కేసులు ఎత్తివేయాలి

సిరిసిల్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై పెట్టిన పోడుభూముల కేసులను వెంటనే ఎత్తివేయాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జి భానోత్ నరేశ్ నాయక్ కోరారు. సిరిసిల్లలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులపై 5వేలకు పైగా అక్రమంగా కేసులు నమోదు చేశారన్నారు. నాయకులు రమేశ్, గంగాధర్, మంగ్య, నరేశ్, జ్యోతిబాయి, తదితరులు పాల్గొన్నారు.

● ఉద్యమ నాయకులను గెలిపించాలి

సిరిసిల్లటౌన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకులను గెలిపించాలని కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక అభ్యర్థి వై.అశోక్ కుమార్ కోరారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన ఉన్న తనకు మొదటి ప్రాధాన్యంగా ఓటు వేయాలని కోరారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

● ప్రత్యేక పూజలు

వేములవాడఅర్బన్: పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్,తదితరులున్నారు.

● విద్యావంతులు మేల్కొనాలి

సిరిసిల్లటౌన్: ప్రతి ఎన్నికల్లో ఉన్నత వర్గాలకు చెందిన వారే రాణిస్తున్నారని ఇప్పటికైనా విద్యావంతులు, మేధావులు మేల్కొనాలని ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మంద జ్యోతి కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా కన్వీనర్ కేసుగాని పరమేశ్వరి, జిల్లా కో కన్వీనర్ ఎడపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

● ప్రశంసాపత్రాలు అందజేత

కోనరావుపేట: మండలంలోని కనగర్తి ప్రాథమిక పాఠశాలలో చేతిరాత (కాలిగ్రఫీ)పై అందిస్తున్న శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినోద్ కుమార్, పాఠశాల హెచ్ఎం కోత్వాల్ నర్సయ్య శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ కాలిగ్రఫీ నిపుణులు కాంబోజి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● మిస్సైల్స్ అండ్ శాటిలైట్ నమూనా ప్రదర్శన

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ వారి ఆధ్వర్యంలో మిస్సైల్స్, శాటిలైట్స్, రాకెట్స్ ప్రయోగం, చంద్రయాన్‌లకు సంబంధించి మోడల్స్ ప్రదర్శించి వివరించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో డీఆర్డీవో, ఇస్రో పాత్ర గుర్చి విద్యార్థులకు వివరించారు. పాఠశాల హెచ్ఎం శ్రీకాంత్, సాయి, ఉపాధ్యాయులు కిషన్, వేణుమాధవ్, వెంకటేశం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

● వర్గీకరణలో పారదర్శకత పాటించాలి

సిరిసిల్లటౌన్: ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం పారదర్శకత పాటించాలని బేడ, బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు కోరారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అలుపెరుగని పోరాటం చేసినందుకు మందకృష్ణకు, వర్గీకరణ విషయంలో అనుకూలంగా స్పందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, పాల్గొన్నారు.

● సన్మానం

వేములవాడఅర్బన్: బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన రెడ్డబోయిన గోపీని వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ బుధవారం సన్మానించారు. నాయకులు లక్ష్మణ్, భాను, అరవింద్, నిఖిల్, తిరుపతి తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట: బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్డబోయిన గోపిని బీజేపీ మండల అధ్యక్షుడు భూముల్ల అనిల్‌కుమార్, సీనియర్ నాయకులు సన్మానించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయిగౌడ్, సీనియర్ నాయకులు ఉన్నారు.

● దాడిచేసిన వ్యక్తులపై కేసు

ఎల్లారెడ్డిపేట: భూవివాదంలో దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన భీమరి అభిలాశ్ తన చినబాపు ఇంటివైపు సిమెంట్‌గోడ నిర్మించుకున్నాడు. ఆ గోడను అభిలాశ్ చినబాపు భీమరి నర్సింలు మంగళవారం కూలగొట్టాడు. దీనిపై అభిలాశ్ తండ్రి అంజయ్య ఎందుకు తొలగించావని అడుగగా.. నర్సింలు ఆగ్రహంతో అంజయ్య, అతని భార్య మణెవ్వలపై దాడి చేశాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

● వృద్ధుడిపై కోతుల దాడి

సిరిసిల్ల: పట్టణ శివారులోని రగుడులో బుధవారం కోతుల దాడిలో వృద్ధుడు గాయపడ్డారు. రగుడుకు చెందిన దొంతుల మల్లయ్యపై కోతులు దాడి చేసి గాయపరిచాయి. అతన్ని సిరిసిల్ల జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. మున్సిపల్ అధికారులు రగుడులో కోతుల బెడదను అరికట్టాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు వంగ అనిల్‌కుమార్ కోరారు.

ఘనంగా ఎల్లమ్మ సిద్ధోగం



చందుర్తి : ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు



వేములవాడ రూరల్: ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

చందుర్తి: మండలంలోని సనుగులలో రేణుకా ఎల్లమ్మ తల్లి సిద్ధోగం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గౌడ సంఘం నాయకులు విప్‌ను ఘనంగా సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, పొద్దు పొడుపు లింగారెడ్డి, సనుగుల సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రామస్వామి, నాయకులు నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు మనోహర్‌రెడ్డి పూజలు

రేణుకా ఎల్లమ్మ సిద్ధోగంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ ఏఎంసీ మాజీ అధ్యక్షుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గౌడ సంఘం నాయకలు ఘనంగా సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు రాజు, మాజీ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వేములవాడరూరల్: మండలంలోని పోశెట్టి పల్లెలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి పట్నాలు, ఫాజుల్‌నగర్‌లో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి సిద్ధోగ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, గడ్డం హన్మాండ్లు, మాజీ సర్పంచ్ వేణు యాదవ్, గోపు బాల్ రాజ్, మోహన్ యాదవ్, గౌడ సంఘం అధ్యక్షుడు అంజయ్య గౌడ్, అభి గౌడ్, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, సతీశ్ రెడ్డి, సాయి గౌడ్, అంజి, మల్లేశం, శేఖర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని మరిమడ్లలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. డప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు నందూగౌడ్, జింక శ్రీనివాస్, రాజ మల్లేశం, దిలీప్, పుల్కం మల్లేశం, రాజేందర్, దేవనర్సయ్య, మల్లేశం, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీకి ఘన నివాళి

వేములవాడ అర్బన్/వేములవాడరూరల్/కోనరావుపేట/బోయినపల్లి/చందుర్తి/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి/ఇల్లంతకుంట: సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం నిర్వహించారు. వేములవాడ మండలంలోని చీర్లవంచ, ఆరెపల్లి, వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లి వార్డు, జయవరం గ్రామంలో శివాజీ జయంతి నిర్వహించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బోయినపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శివాజీ జయంతి నిర్వహించారు. రత్నంపేటలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి, మల్కపేట, మంగళ్లపల్లి, నాగారం, కోనరావుపేటలో, ఇల్లంతకుంటలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. చందుర్తి మండలం ఎన్గల్‌లో విగ్రహానికి బీజేపీ వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య క్షీరాభిషేకం చేసి పూలమాల వేశారు. వేములవాడ మండలంలోని ఆరెపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి గంభీరావుపేట పురవీధుల గుండా ర్యాలీ తీశారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేట అంగడిబజార్ నుంచి ట్రాక్టర్‌పై శివాజీ ఫొటోను ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. తంగళ్లపల్లి మండంలోని పద్మనగర్‌లో స్టార్ యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతిని నిర్వహించారు. పద్మనగర్ నుంచి తంగళ్లపల్లి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు.



వేములవాడరూరల్: శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న విప్ ఆది శ్రీనివాస్



ముస్తాబాద్ : గూడెంలో..



బోయినపల్లి: రత్నంపేటలో సుంకె రవిశంకర్, తదితరులు



కోనరావుపేట: మామిడిపల్లిలో..

● కాంగ్రెస్ నాయకుల ప్రచారం

బోయినపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వీ.నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఇరువాల మహేందర్ ఆధ్వర్యంలో మండలంలోని వెంకట్రావుపల్లిలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహేందర్ మాట్లాడుతూ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యంగా ఓటు వేయాలని అభ్యర్థించారు.